## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 74 గురువారం, జూన్ 13, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


# ఏపీ ముఖ్యమంత్రిగా బాబు ప్రమాణం

**25 మందితో మంత్రివర్గం ఏర్పాటు**

**మంత్రుల్లో 17 మంది కొత్తవారికి చోటు**

**జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరికి స్థానం**

**కార్యక్రమానికి హాజరైన ప్రధాని, కేంద్ర మంత్రులు**

**నేడు సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబు**



హైదరాబాద్, జూన్ 12 : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. చంద్రబాబుతోపాటు జనసేన పార్టీ నాయకుడు పవన్ కల్యాణ్, లోకేశ్ సహా మొత్తం 25 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రవాణా మంత్రి నితిన్ గడరీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పలువురు కేంద్రమంత్రులు, సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, సినీ నటులు చిరంజీవి, రజినీకాంత్, రామ్‌చరణ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎల్జేపీ చీఫ్, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, మాజీ గవర్నర్ తమిళిసై తదితరులు హాజరయ్యారు. మంత్రుల ప్రమాణం కార్యక్రమం ముగిసిన అనంతరం చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వెళ్లారు. గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి, సాయంత్రం అమరావతికి చేరుకోనున్నారు.

### నాలుగోసారి ముఖ్యమంత్రిగా..

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం ఇది నాలుగోసారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు.. నవ్యాంధ్రప్రదేశ్‌కు సీఎం కావడం ఇది రెండోసారి. చంద్రబాబు మంత్రివర్గంలో తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన 10 మందికి చోటు దకింది. గతంలో పలుమార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన ఏడుగురు మొదటిసారి మంత్రులయ్యారు. మంత్రుల్లో జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరికి స్థానం కల్పించారు. కాగా మంత్రిపదవులు ఆశించిన పలువురు సీనియర్లకు నిరాశే మిగిలింది. వీరిలో గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అయ్యన్నపాత్రుడు, ధూళిపాళ్ల నరేంద్ర, గంటా శ్రీనివాసరావు, యరపతినేని, బొండా ఉమ, గద్దె రామ్మోహన్, బాలకృష్ణ, పరిటాల సునీత, కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి, కన్నా లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

### సీఎం ముఖ్యకార్యదర్శిగా ముద్దాడ రవిచంద్ర

ఏపీ సీఎం ముఖ్యకార్యదర్శిగా ముద్దాడ రవిచంద్ర నియమితులయ్యారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం అయిన కొద్ది నిమిషాల్లోనే ఏపీ చీఫ్ సెక్రటరి నీరబ్‌కుమార్ సీఎం ముఖ్యకార్యదర్శిగా రవిచంద్రను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే బాధ్యతలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది.

### నేడు బాబు బాధ్యతల స్వీకరణ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం 4.41గంటలకు బాధ్యతలు చేపట్టనున్నారు. వెంటనే ఆయన ఐదు ఫైళ్లపై సంతకం చేయనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి హోదాలో మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం, పింఛను రూ.4వేలకు పెంచుతూ మూడో సంతకం, స్కిల్ సెన్సెస్‌పై నాలుగో సంతకం, అన్న క్యాంటీన్లపై ఐదో సంతకం చేయనున్నారు. దీనికి సంబంధించిన ఫైళ్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు.




# టెట్ ఫలితాలు విడుదల

**పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో 34.18% క్వాలిఫై**

**అర్హులకు ఒకసారి డీఎస్సీకి ఉచిత దరఖాస్తు**

**అనర్హులకు ఉచితంగా డిసెంబర్ టెట్ అప్లికేషన్**

**అర్హత సాధించని 15 వేల మంది టీచర్లు**

హైదరాబాద్, జూన్ 12 : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఈ ఫలితాలను విడుదల చేశారు. టెట్ పేపర్ -1లో 57,725 (67.13%), పేపర్ -2లో 51,443 (34.18%) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. పేపర్1కు 85,996 మంది, పేపర్2 పరీక్షకు 1,50,491 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నిరుడు టెట్‌తో పోల్చితే ఉత్తీర్ణత శాతం పెరగడం విశేషం. పేపర్ -1లో ఏకంగా 30.24శాతం, పేపర్ -2లో 18.88శాతం ఉత్తీర్ణతశాతం పెరిగినట్టు అధికారులు వెల్లడించారు. కాగా, అర్హత సాధించని అభ్యర్థులకు ప్రభుత్వం ఉపశమనం ఇచ్చింది. టెట్ -24లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు డిసెంబర్ టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు కల్పించింది. టెట్-24లో అర్హత సాధించిన వారికి ఒకసారి డీఎస్సీ పరీక్షకు ఉచితంగా దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించింది. టెట్ మెమోలను https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు అధికారులు తెలిపారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**6 గ్యారంటీల్లో 5 అమలు చేశాం**

**ఉద్యోగులకు ప్రతినెల 1న వేతనాలు ఇస్తున్నాం : డిప్యూటీ సీఎం భట్టి**

ఖమ్మం వన్‌టౌన్: మహిళల ఆర్థిక స్వావలంబనే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ నుండి బుధవారం ఆయన పల్లెవెలుగు బస్సులో చింతకాని మండలం జగన్నాధపురం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా సాధారణ ప్రయాణికుడిలానే టికెట్ తీసు కుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాల అమలుపై మహిళలతో, జీరో టిక్కెట్ విధానం గురించి కండక్టర్ శైలజను అడిగి తెలుసుకున్నారు. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మతో భట్టి మాట్లాడుతూ కరెంట్ మంచిగా వస్తుందా...ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణం చేశారని అడిగారు. అందుకు వారు సమాధానమిస్తూ ఉచిత బస్సుల్లో ప్రయాణం వల్ల ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీలో పెట్టాలనే ఆలోచన చేస్తున్నామని భట్టి తెలిపారు. రాష్ట్రంలో 92% ఉన్న బలహీన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా, మూసివేస్తారా, అమ్ముతారా అన్న దశ నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడంతో పాటు సంస్థను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశామన్నారు. కాగా, గత పాలకులు రూ.7లక్షల కోట్లు అప్పులు చేస్తే ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని నెమ్మదిగా గాడిలో పెడుతున్నామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి వెంట వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ వీపీ.గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న బస్సులో ప్రయాణించారు.

# టీడీపీ కార్యకర్తలా.. గూండాలా..
# ఇదేం అరాచకం: వైఎస్సార్‌సీపీ నేతలు

**ఏపీలో టీడీపీ దాడులపై రాష్ట్రపతికి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు**



న్యూఢిల్లీ: ఏపీలో టీడీపీ దాడులపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రి, జాతీయ మానవహక్కుల కమిషన్లకు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. అనంతరం ఆ పార్టీ ఎంపీలు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలో శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరినట్లు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. వారం రోజులుగా టీడీపీ శ్రేణులు దాడులకు తెగబడుతున్నాయి. వక్రీకరించే బుద్ధి చంద్రబాబు, ఆయన పార్టీ నాయకులకే ఉంది" "చట్టం లేదు, సేచ్ఛ లేదు, న్యాయం లేదు. అన్యాయమే రాజ్యమేలుతోంది. బాధితులు ఫిర్యాదు చేస్తామన్నా పోలీసులు స్వీకరించే పరిస్థితి లేదు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. వెళ్లాయి.. కానీ ఎలాంటి పరిస్థితి ఎన్నడూ లేదు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, వాళ్ల ఆస్తులే లక్ష్యంగా చేసుకుని టీడీపీ శ్రేణులు స్వైర విహారం చేస్తున్నాయి. మీరు టీడీపీ కార్యకర్తలా.. గూండాలా?. ప్రమాణస్వీకారానికి ముందే చంద్రబాబు హింసను ప్రేరేపించారు. హింసకు గురైన బాధితులు ఆక్రందనలు చంద్రబాబుకు కనిపించడం లేదా?" అని విజయసాయిరెడ్డి మండిపడ్డారు. "ఇది చీకటి అధ్యాయంగా చరిత్రలో మిగిలిపోతుంది. టీడీపీ దాడులు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. టీడీపీకి వ్యతిరేకంగా ఉన్నవాళ్లపై దాడి చేసి, సోషల్ మీడియాలో వీడియోలు పెడుతున్నారు. మంగళగిరిలో లోకేష్ మనుషులు సోషల్ మీడియా కార్యకర్తల పట్ల అమానుషంగా ప్రవర్తించారు. బంగారం లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టీడీపీ తగలబెడుతోంది. ఈ హింస ఇలాగే కొనసాగితే బీజేపీ కూడా బాధ్యత వహించాల్సి వస్తుంది. ఇలా దాడులు చేయడం మంచి సంప్రదాయం కాదు. చివరకు మీడియా స్వేచ్ఛను కూడా అణచివేస్తున్నారు. ఏపీలో రాజ్యాంగం కుప్పకూలిపోయింది."అని విజయసాయి ధ్వజమెత్తారు.



# 25 వేల పోస్టులను భర్తీ చేస్తామని కేవలం 11 వేలకే నోటిఫికేషన్ ఇచ్చారు: హరీశ్‌రావు

డీఎస్సీ ద్వారా 25 వేల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 11 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఆయన పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలల్లో మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. 'మనఊరు-మనబడి' కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి... ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలన్నారు. స్కూళ్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్పోరేట్ స్కూళ్లకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందుతోందన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా గత ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ సైదాపూర్ జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అందుకోసం ప్రభుత్వాలు సకల సౌకర్యాలు అందిస్తున్నట్లు ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభ రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలోని వెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆది నుండి నేటి వరకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో ఎదిగేలా మంచి విద్యను అందిస్తున్నాయని, దేశ, రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖులతో పాటు చిరుద్యోగుల నుండి అత్యున్నత స్థాయి ఉద్యోగులంతా ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రయోజకులు ఐనవారేననీ గుర్తు చేశారు. ప్రస్తుతం పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతుల పాటు నాణ్యమైన ఉచిత విద్యతోపాటు మంచి భోజన సౌకర్యం, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందడమే కాకుండా సమర్ధవంతులైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందుతుందని. విశాల మైదానాలు కలిగి, విశాల గదులలో డిజిటల్ విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు, క్రీడా నైపుణ్య శిక్షణ ద్వారా మంచి క్రీడాకారులుగా రాణించవచ్చున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతిలో అన్ని పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే ఏకైక మండలంగా నిలవడం హర్షణీయమన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెరుగు దేవేందర్ రెడ్డి, సైదాపూర్ ఎంపీటీసీ సభ్యులు తొంట ఓదెలు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ తలగంప మంజుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ బాబు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



జనసముద్రం జూన్ 12: డిండి:- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీ నూతన కమిటీని బుధవారం స్థానిక షాదీఖానా లో గౌరవ అధ్యక్షుల సవ ఌక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ రషీద్, అధ్యక్షులుగా షేక్ ఉమర్, ఉపాధ్యక్షులుగా షేక్ చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఖయ్యూమ్,సహాయ కార్యదర్శిగా మహమ్మద్ నజీర్,కోశాధికారిగా షేక్ ఇస్మాయిల్,ముఖ్య సలహాదారులుగా మహమ్మద్ హాఫీజ్, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ మైనోద్దీన్,షేక్ అన్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ పీర్ మహమ్మద్, మహమ్మద్ అబ్దుల్ కలీం,సలీం, అయ్యూబ్, బాసిద్,గౌస్,అబ్దుల్లా, షౌకత్,అప్సర్,అఫ్రోజ్,అలీమ్, జహీర్,హుస్సేని,బాబా,జాకీర్, సమీర్, ఫసీన్, సోహెల్, మెహరాజ్, సిరాజ్, నసీర్,అన్వర్, మోసిన్, ఆసిఫ్,సద్దామ్,షరీఫ్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి, భావి భారత పౌరులను కాపాడుకోవాలి

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ జూన్ 12 :- బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో గత మూడు రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఎఫర్ట్ సంస్థ మండలంలోని అన్ని గ్రామాలలో గతంలో ఏర్పాటుచేసిన చైల్డ్ కలెక్టివ్ లలో మరియు సి బి వో సభ్యులతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. దీనికోసం సంస్థ సభ్యులు చైల్డ్ కలెక్టివ్ లలో ఉన్నటువంటి యుక్త వయస్సు బాలబాలికలకు బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం గురించి తెలియజేస్తూ, పలక, బలపం పట్టాల్సిన చేతులు బండెడు చాకిరీ చేస్తున్నాయని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి భావి భారత పౌరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అవగాహన కార్యక్రమం నిర్వహించి తదనంతరం పిల్లలకు బాల కార్మిక వ్యవస్థ పై డ్రాయింగ్స్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గ్రామస్థాయి లో ఉన్న కమ్యూనిటీ సభ్యులతో ఈ బాల కార్మిక వ్యవస్థ గురించి ఈ వ్యవస్థ వలన కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రస్తుతం గ్రామస్థాయిలో విద్యా శాఖ ద్వారా జరుగుతున్నటువంటి బడిబాట కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ సిబ్బంది పాల్గొని బడి బయట ఉన్నటువంటి పిల్లలను, బాల కార్మికులు గా ఉన్నటువంటి పిల్లలను గుర్తించి స్థానిక పాఠశాల యందు చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా,ఏఎన్ఎం లు, గ్రామస్తులు, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కుంభంని ఆహ్వానించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన నాయకులు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య ముదిరాజ్,కుల దేవాలయ కమిటీ చైర్మన్ అరిగే వెంకటేష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు పెంటబోయిన రాము ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి కనకబోయిన నాగరాజు,ముదిరాజ్ కుల పెద్దలు పొన్న మహేష్ ముదిరాజ్,పెంటబోయిన మల్లేష్,కడెం కుమార్,అరిగే పోషయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష అవకతవకలపై సీబీఐ చేత విచారణ చేపట్టాలి

## నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్



జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 12: దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని రమేష్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పొన్నం భాస్కర్ హరీష్ నవీన్ లావణ్య మమత వనిత సుమలతరాలు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.మహేష్, ఎస్.వి.శ్రీకాంత్ డిమాండ్




జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 12:రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేష్,ఎస్.వి.శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం కరీంనగర్ లో జరిగిన సంస్థ జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండానే విచ్చలవిడిగా బ్రాంచీలు నెలకొల్పుతూ విద్యార్థి తల్లిదండ్రుల నుండి కోట్లాది రూపాయలు దండుకుంటున్నాయని మండిపడ్డారు.తక్షణమే జిల్లా డీఈవో శ్రీచైతన్య,నారాయణ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన కూడా విద్యార్థులను పాత సమస్యలే వెంటాడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నేటికీ పూర్తి స్థాయిలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. స్కావెంజర్స్, అటెండర్స్ లేక పాఠశాలలు కూనరిలుతున్న అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలలు లేని ఊరు ఉండదని గొప్పగా ప్రకటిస్తున్నా ప్రభుత్వ పని విధానం ఆ వైపుగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మూతబడుతున్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇంకోవైపు కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు.గత ప్రభుత్వం లాగానే గత ఈ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న ఇంతవరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం శోషనీయమన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడంతో విద్యాశాఖ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్య వైఖరిగా ఉందో అర్థమవుతుందన్నారు.ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నీట్ యూజీ 2024 పరీక్ష ను దేశంలోనే అతిపెద్ద పరీక్షా స్కామ్ గా మార్చిందన్నారు.దేశానికి వైద్యాన అందించే డాక్టర్లను తయారుచేసే పరీక్షలో అవకతవకలకు పాల్పడి లక్షల మంది విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి నీటి యూజీ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విద్యార్థులకు న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్,జిల్లా సహాయక కార్యదర్శి కొయ్యడ అరవింద్, జిల్లా నాయకులు ఎండీ అస్లాం, ఎండీ సోను,నేరళ్ల సాయి కిరణ్,జి.కౌశిక్, మహ్మద్ ఆఫ్రోజ్, ఎస్కే. సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తెలుగుదేశం అధికారం చేపట్టడంతోభద్రాచలం లోతెదేపా సంబరాలు



జనసముద్రం జూన్ 12 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నాలుగవసారి ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.ఈసందర్భంగా భద్రాచలంకూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించరు .అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ర్యాలీగా శ్రీ సీతారామచంద్ర దేవస్థానానికి చేరుకొని చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితే 11 కొబ్బరికాయలు కొడతామని మొక్కుకున్న తెలుగుదేశం నాయకులు ఆ మొక్కును ఈరోజు ఆలయ ఆవరణలో తీర్చుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహాన్ని చేరుకొని ఆంధ్రప్రదేశ్లో సైకో పాలన పోయి రామన్న రాజ్యం వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని నాయకులు తెలియజేశారు. పోలవరం మరియు అమరావతి త్వరితగతిన పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాల్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివా సన్, కుంచాల రాజారాం, కంభంపాటి .సురేష్ కుమార్, కోనేరు రాము ,అబినేని. శ్రీనివాస్ అడుసుమిల్లి. జగదీష్ తాళ్లూరు. చిట్టిబాబు పోటు. వెంకటేశ్వర్లు నూతలపాటి. దాసయ్య కొడాలి. చంటి రాఘవ రేపాక. రాంబాబు దుక్కిపాటి. ప్రకాష్ రావు కొండవీటి. అశోక్ ఫణి, ఉదయ్ కుమార్ చల్లగుండ్ల. నాగేశ్వరరావు పల్లెంటి. దేశప్ప పరిమి. సోమశేఖర్, నాగరాజు వెంగమాంబ. సుబ్బారావు గున్నం. రమేష్ ,కృష్ణమోహన్, దారపునేని. కృష్ణ కొండవీటి. బ్రదర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాలల పున:ప్రారంభ రోజున పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ

## రాష్ట్రంలోనే మొదటగా ఏకరూప దుస్తుల తయారీ చేసిన సూర్యాపేట జిల్లా...

## మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం ...

## విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికేల ఏర్పాట్లు...

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు





జన సముద్రం// ప్రతినిధి// మునగాల// పాఠశాలలు ప్రారంభించిన రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పుస్తకాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. బుధవారం సూర్యాపేట జిల్లాలోని మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట లో బాగంగా ఏర్పాటుచేసిన ఉచిత పుస్తకాలు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులను కల్పించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య ఉండే విధంగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ముందుగా పాఠశాల ప్రవేశద్వారాలకు మామిడి తోరణాలు కట్టి పండుగ వాతావరణంలో విద్యార్థులకు కలెక్టర్ పుష్పాలని ఇచ్చి సుస్వాగతం పలికారు. అమ్మ ఆదర్శ పాఠశాల భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 536 పాఠశాల గాను 300 పాఠశాలలో పనులు పూర్తయినవని రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా కోడ్ ఉన్నందున ఇంకా 236 పాఠశాలలో పనులు పూర్తి కాలేదని వారంలోగా పనులు పూర్తి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం మంచి ఆశయంతో విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందిస్తున్నారని స్వయం సహాయక సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు తయారు చేయడం జరిగిందని, రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా ఇచ్చిన లక్ష్యాన్ని మొదటగా పూర్తి చేసిందని కలెక్టర్ స్వయం సహాయ సంఘాలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా జిల్లాలో 53,458 జతల ఏకరూప దుస్తులు తయారు చేయడం జరిగిందని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో దుస్తుల కటింగ్ మిషన్లు కూడా అందజేయడం జరిగిందని, స్వయం సహాయక సంఘాలు బలపడితే వారి కుటుంబాలు కూడా ఆర్థికంగా బాగుపడతాయని ప్రభుత్వం సంఘాలకు దుస్తుల తయారీ అందజేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేస్తున్న దుస్తులను చూసి రెడీమేడ్, ప్రైవేట్ సంస్థలు ఆశ్చర్యపోతున్నాయని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చదువు విషయంలో వినూత్నమైన మార్పులు తీసుకుని వస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష , యంపిపి బిందు రెడ్డి, zptc జ్యోతి, సలీం షారుక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి. ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విస్మృత వీరుల చరిత్రకారుడు డా.కే. ముత్యం



జన సముద్రం న్యూస్ హైదరాబాద్‌బీ అట్టడుగునపడి కాన్పించని కథలన్నీ కావాలిప్పుడు...దాచేస్తే దాగని సత్యం" అన్న మహాకవి శ్రీశ్రీ మాటలను అక్షరాల ఒంటబట్టించుకున్న రచయిత అతడు... అందుకే చరిత్ర నిర్మాణంలో విస్మరణకు గురైన ప్రజాపోరాట చరిత్రలు, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన ప్రజాయోధుల చరిత్రలు ఆయనకు నిరంతర అధ్యయనాలుగా మారాయి, కేవలం ఆయన అధ్యయనం చేయడం వరకే పరిమితం కాలేదు.ఆయా పోరాటాల చరిత్రలపై పరిశోధనలు చేసాడు,ప్రజావీరుల చరిత్రలను వారి మూలాల్లోకి వెళ్లి అక్షరబద్ధం చేసాడు.అనేక పుస్తకాలను ఆయన వెలువరించాడు. అందుకోసం ఆయన పడ్డ శ్రమ ఎంతో విలువైనది.ఆయన "జీవిత చరిత్ర'లను రాయడంలో నిపుణులు. ఆయన సంభదిత పోరాట చరిత్రలకు సంబంధించి,పోరాటాయోధుల గురించి ఆధారాలు,సాక్ష్యాలు సేకరించుకుని,నిర్ధారించుకుని మాత్రమే రచనకు పూనుకుంటాడు.ఆయనే డాక్టర్ కొట్టూరి ముత్యం...డాక్టర్ కే.ముత్యం రాసిన ప్రజా పోరాటచరిత్రలను,పోరాట వీరులచరిత్రలను చదివినప్పుడు మనకు ఇప్పటికే అందుబాటులో ఉన్న చరిత్రను పరిశీలించినట్టైతే ఇంకా ఎన్నో ప్రజాపోరాటాలను, ఇంకా ఎందరో ప్రజా పోరాట వీరుల చరిత్రలను,కారణాలు ఏమైనా కావచ్చు...చరిత్రకారులు విస్మరణకు గురిచేశారన్నది మనకు కొట్టొచ్చినట్టుగా కన్పిస్తుంది.వేటగాళ్ళెప్పుడూ వేటగాళ్ల గురించే రాసుకుంటారు...గాయపడ్డ వాళ్ళు రాసుకున్నప్పుడే అసలు వాస్తవాలు బయటికి వస్తాయన్న కవి మాటలు అక్షర సత్యం.ఇటీవల హుస్సేన్ రాసిన"తల్లు బిడ్డలు",గురిజాల రవీందర్ రావు రాసిన"బొగ్గురవ్వలు" పుస్తకాలు అందుకు నిదర్శనంగా నిలుస్తాయి.డాక్టర్ కే.ముత్యం ప్రజాపోరాటాల్లో గాయపడ్డవాళ్ళ తరఫున నిలబడి చరిత్ర నిర్మాణానికి పూనుకున్నాడు. ఆయా కాలాలలో జరిగిన పోరాట ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగాడు, ఆయా కాలాల్లోని పత్రికలను సేకరించాడు.ఆ పోరాటాల్లో పాల్గొని జీవించి ఉన్న వాళ్ళ అనుభవాలను,ఒక వేళ పోరాటాల్లో పాల్గొన్న వారు అమరులైతే పోరాటంలో వారి సహచరులను,వారి సమకాలీకులను కలసి చరిత్రను రికార్డ్ చేసాడు.ఇలా చేయడం ఎంతో సాహసం తో కూడుకున్నది మాత్రమే కాదు,ఎన్నో వ్యయప్రయాసాలను భరించవలసివుంటుంది. అలాగే అందరికి సాధ్యమయ్యే పని కూడా కాదు.సమాజంపట్ల,ప్రజా ఉద్యమాలపట్ల నిజాయితీతో కూడిన నిబద్ధత ఉంటే తప్ప సాధ్యం కాదు.ఒక్క మాటలో చెప్పాలంటే డా.ముత్యం చేసిన ప్రయత్నం కత్తిమీద సాములాంటిదనే చెప్పాలి అందువల్ల చరిత్రలో విస్మరణ కు గురైన ప్రజా పోరాటాలను,ప్రజా పోరాట వీరుల చరిత్రను బయట సమాజానికి పరిచయం చేయడానికి డా.ముత్యం పడ్డ తపన,శ్రమ ఎంతో విలువైనది. డా.ముత్యం చేసిన కృషిఫలితంగా చరిత్ర విస్మరించిన ప్రజావీరుల చరిత్రను,వారి పోరాట క్రమాలను తెలుగు సమాజానికి తెలుసుకునే అవకాశం కలిగింది.68 ఏళ్ల క్రితం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని బాచనపల్లి గ్రామంలో జన్మించిన కొట్టూరు ముత్యం ఉస్మానియా యూనివర్సిటీ నుండి తెలుగులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.1993 లో" శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం" అన్న పరిశోధక సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి బెనారస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్(పి.హెచ్.డి) డిగ్రీని పొందారు.అనంతర కాలంలో డా.ముత్యం పోరాట యోధులు,ప్రజాకవి,,రచయిత,గాయకులు "సుబ్బారావు పాణి గ్రాహి" జీవిత చరిత్రను ఆధారాలతో రికార్డ్ చేసి మనకు అందించారు.పాణి గ్రాహి గురించి రాసేటప్పుడు, ముత్యం మూడునెలల పాటు పాణిగ్రాహి సోదరుని ఇంట్లో(ఆయన ఇప్పుడు లేడు) వుండి,పాణిగ్రాహి పాల్గొన్న పోరాట ప్రాంతాల్లో తిరిగి విలువైన సమాచారాన్ని రికార్డు చేసి రాసాడు.ఇప్పటి వరకు డా.ముత్యం ప్రచురించిన పాతికకు పైగా పుస్తకాల్లో సాహిత్య సంబంధమైనవి కూడా ఉన్నాయి.ఆయన రాసిన పుస్తకాల వివరాలు ఇలా ఉన్నాయి.కవిత్వం-స్తబ్ధత(1995),జాతీయ ఉద్యమం-గరిమెళ్ళ సాహిత్యం(1996),సునాముది జీవధార-రైతుల ప్రతిఘటన ఉద్యమం(2003),నేను చిందు ఎల్లమ్మను-స్వీయ చరిత్ర(2006),వి.వెంకన్నతో కలసి చిందు ఎల్లమ్మ స్మారక సంచిక,(2006), ఉత్తర తెలంగాణ సంస్కృతి చరిత్ర(2011), బంకు మల్లయ్య శాస్త్రి జీవిత దృశ్యం(2014),తెలంగాణ శాస్త్రాలు-జానపద సాహిత్యం (2015), తెలంగాణ భాష-తెలుగు భాష-గిరిజనుల భాష(2016),ప్రవహిస్తున్న జ్ఞాపకం (2017),సుబ్బారావు పాణిగ్రాహి జీవితం(2018),లక్ష్మీనరసింహారెడ్డి తో కలసి మట్టి రంగును ఎంచుకున్న కుంచె(2018),గరిమెళ్ళ అలభ్య రచనలు(2019),తెలంగాణ అలభ్య శాసనాలు-సాహిత్య గ్రంధాలు(2019),స్వయం ప్రకాశ్ తో కలసి బాచినపల్లి స్థానిక చరిత్ర(2019),పుల్లెల శ్యామ్ సుందర్ రావు జీవిత చరిత్ర(2020),ఆర్.శివలింగం తో కలసి కష్టాల కొలిమి-త్యాగాల శిఖరం-సర్వదేవభట్ల రామనాథం జీవిత చరిత్ర(2021), ఆర్. శివలింగంతో కలసి పిండిప్రోలు చరిత్ర(2022),ఈ ముగ్గురు ఒక్కరే-జీవిత చరిత్ర (2022), షిల్ల రాజుల రెడ్డి కవిత్వం-జీవిత చరిత్ర(2022),ఆర్.శివలింగంతో కలసి సాయం గంగులు-కోయవీరుని జీవిత చరిత్ర(2014),అన్నవరం దేవేందర్ తో కలసి తెలంగాణ సాయుధపోరాట యోధుడు మేర మల్లేశం చరిత్ర(2024)...అయితే డాక్టర్ ముత్యం గత రెండున్నర సంవత్సరాలు గా తీవ్ర అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమయ్యాడు.లేచి నడవలేడు, స్పష్టంగా మాట్లాడలేడు. ఆయనను పట్టిపీడిస్తున్న వ్యాధి వైద్యుల చికిత్సకు అందడం లేదు కానీ,ఆ వ్యాధి ఆయన మేధస్సులో బలంగా నాటుకుపోయిన జ్ఞాపకశక్తి తో గెలువలేక పోతుంది.అలాంటి అనారోగ్యంతో నే ఇదే సంవత్సరంలో ఆర్.శివలింగంతో కలసి "సోయం గంగులు చరిత్ర" ను,ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ తో కలసి "మేర మల్లేశం జీవిత చరిత్ర"లను వెలికి తీసుకు రావడం డా.ముత్యంలోని సామాజిక బాధ్యతను,నిబద్ధతను,పట్టుదలను అలాగే ధైర్యాన్ని నిరూపిస్తుంది.అయితే ఈ రెండు పుస్తకాలు రావడానికి తోటి రచయితల తోడ్పాటు ఉన్నప్పటికీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో సాహిత్య విద్యార్థిగా ఉన్న తన కూతురు ప్రత్యూషా యామిని అందించిన సహాకారం మరువలేనిది.తాను రాసే చరిత్రలో చిన్న పొరపాటున కూడా అంగీకరించలేని మనస్తత్వం డా ముత్యం ది.మాటలు స్పష్టంగా రాని డా.ముత్యం మాటలను వాయిస్ రికార్డ్ చేసి,దాని ద్వారా తెలుగు స్క్రిప్టును తయారు చేసి,అనేకసార్లు డా.ముత్యం చేసే మార్పులు, చేర్పులను ఎంతో ఓపికతో చేసిన యామిని కృషి అభినందించదగ్గది. రా.ముత్యం పదేళ్ల పాటు కరీంనగర్ లోని శాతవాహన విశ్వ విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిపై తెలుగు విభాగాధిపతిగా పనిచేసి రిటైర్ అయ్యారు.కాంట్రాక్ట్ ఉద్యోగం కావడం వల్ల ఆయనకుపెన్షన్ రావడం లేదు.అయిన ఆయనలో నిరాశ కనిపించదు..డాక్టర్ ముత్యం సహచరి డాక్టర్ అపర్ణ గచ్చిబౌలి లోని కేంద్రీయ విద్యాలయంలో హిందీ భాష అధ్యాపకురాలుగా పనిచేస్తుంది. డా.ముత్యం ఉత్తర భారతానికి చెందిన అపర్ణతో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏర్పడిన పరిచయంతో సహచరులయ్యారు.వీరికి కూతురు ప్రథ్యూష యామిని,కొడుకు వసంత్ వున్నారు.డా.ముత్యం అనారోగ్యం నుండి త్వరగా కోలుకుని,మరి కొందరి విస్మృత వీరుల చరిత్రలను అందించాలని కోరుకుందాం. -ఆవునూరి సమ్మయ్య, రచయిత. 98491 88633.

# బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

**బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన బడి బాట కార్యక్రమంలో MEO వెంకటయ్య తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ,స్కూల్ యూనిఫామ్ లను అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి 12 జూన్ జన సముద్రం న్యూస్ ప్రతినిధిఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం తెరచుకోనున్నాయి అని,ఈ నెల 6వ తేదీన ప్రారంభమైన 'బడిబాట' కార్యక్రమం 19వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం కొనసాగునని , ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బడిబాట పట్టనున్నారు అని ,తొలిరోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫారాలు అందజేస్తున్నామని అదేవిధంగా 1 వ తరగతి నుండి 5 తరగతి వరకు విద్యార్థులకు ఉచిత వర్క్‌షీట్‌లు,పుస్తకాలు మరియు 6 వ తరగతి నుండి 10 తరగతి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్‌లు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో అవసరమైన మరమ్మతు పనులను దాదాపు పూర్తి చేయడం జరిగినది అని. తరగతి గదులను అలంకరించి, ప్రవేశ ద్వారాలకు మామిడి తోరణాలు కట్టి పండగ వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేయడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని , సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, తన వంతు కృషి, సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది అని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన 'మన ఊరు-మన బడి' - 'మన బస్తి-మన బడి' కార్యక్రమంతో సర్కారు బడులు కొత్తరూపు సంతరించుకున్నాయి అని, సకల హంగులతో సర్వాంగ సుందరంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి వాటి రూపురేఖలే మరినాయి అని, తెలంగాణ గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అని దేశంలోకెల్లా అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని పేర్కొన్నారు. అదేవిధంగా 1,002 గురుకుల పాఠశాలల్లో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతున్నదని, ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి 1 లక్షా 25 వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం వెచ్చిస్తున్నదని సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు మన ఊరు-మన బడి, మన బస్తి - మన బడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి వాటి రూపురేఖలే మార్చేస్తున్నదని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.విద్యతోనే వికాసం,విద్యతోనే ఆత్మవిశ్వాసం,ప్రతి తరగతి గది, తరగని విజ్ఞాన గని ఆ నాలుగుగోడలే.. దేశ భవిష్యత్తుకు మూలస్తంభాలు.ఈ సిద్ధాంతాన్ని నమ్మడమే కాదు అక్షరాలా ఆచరించింది అని, మన ఊరు-మన బడితో సమూల మార్పులు 26 వేల పాఠశాలలకు సరికొత్త రూపురేఖలు ,సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనమైనా సర్కారు బడిలో ఇంగ్లీష్ మీడియం బోధనైనా ప్రతి ఆలోచన విప్లవాత్మకం ప్రతి నిర్ణయం ప్రతిష్ఠాత్మకం మన భావితరాలకు బంగారు బాటలేసే ఈ మహాయజ్ఞంలో మేముసైతం అంటూమనసుపెట్టి పనిచేస్తున్న ఉపాధ్యాయులకుక్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సేవలు అందిస్తున్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ , బిమయ్య, మహేందర్ శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింత కింది రవీందర్ గౌడ్, ప్రసాద్ పద్మారావు, పొడుగు రాంబాబు, కొండల్ రెడ్డి, లింగం శ్రీనివాస్, రమేష్, వేణు గోపాల్ రెడ్డి, నటరాజ, రవి యాదవ్ ,రమణయ్య, గోవిందా చారి, అహ్మద్, అజాం, మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ టికెట్ ధరల్లో పెరుగుదల టోల్ యూజర్ చార్జీ రూ: 3 చొప్పున పెరిగాయి.






జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 12 జూన్ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ టికెట్ చార్జీల్లో స్వల్పంగా పెరుగుదల చోటు చేసుకుంది.టోల్ గేట్ రుసుములు (యూజర్ చార్జీలు) పెరిగాయి.టోల్ ప్లాజాలు ఉన్న మార్గాల్లో ప్రయాణించే ఆర్టీసీ బస్సులో టికెట్ ధరలు రూ: 3 చొప్పున పెరిగాయి.ఇటీవల కేంద్ర ప్రభుత్వం టోల్ రుసుములను సవరించిన విషయం విధితమే.జాతీయ రహదారులపై అన్ని టోల్ గేట్లలో ఈ రుసుములు స్వల్పంగా పెరిగాయి.ఆర్టీసీ బస్సులు కూడా టోల్ రుసుములు చెల్లించాల్సి ఉంటున్నందున, టికెట్ ధరల్లో ఆ రుసుము కూడా జత చేస్తున్నారు.ఇప్పుడు టోల్ గేట్ చార్జీలు పెరగడంతో ఆర్టీసీ కూడా ఆ భారాన్ని ప్రయాణికులపైనే మోపింది.టికెట్ చార్జీల్లో కలిసి ఉన్న టోల్ రుసుములను రూ:3 చొప్పున పెంచింది. ఎక్స్ప్రెస్ బస్సుల్లో రూ: 10 గా ఉన్న టోల్ రుసుమును రూ: 13 కు, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ, వజ్ర బస్సుల్లో ఉన్న రూ: 13ను రూ:16కు పెంచింది. గరుడ ప్లస్ బస్సుల్లో రూ:14 నుండి రూ:17 కు, నాన్ ఏసీ స్లీపర్, హైబ్రిడ్ స్లీపర్ బస్సుల్లో రూ:15 నుండి రూ:18కి, ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ:20 నుండి రూ:23కు పెంచారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ను కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు శేరి లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్**

శేరిలింగంపల్లి 12 జూన్ జనసముద్రం న్యూస్‌శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని,నిధుల మంజూరుకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు,అనంతరం మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వినతిపత్రాన్ని అందించారు.అనంతరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు.

## ఎస్సై ఎప్పుడొస్తారు

## మాదారం పోలీస్ స్టేషన్లో గ్రామాలు విలీనం చేయాలి

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి , దాసరి శ్రీనివాస్, జూన్ 12, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని తాండూర్ పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్ ఎప్పుడు వస్తాడని ప్రజలు ఎదురుచూస్తున్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ మండలాల వారీగా కేసుల విషయంలో అధిక సంఖ్యను కలిగి ఉంటుంది. తాండూర్ పోలీస్ స్టేషన్ మాదారం పోలీస్ స్టేషన్ కంటే విస్తీర్ణంలో అనేక గ్రామాలను కలుపుకొని ఉంటుంది. బోయపల్లి, కత్తెర్ల,చౌటపల్లి,అంకుశం, లింగదారి గూడెం, బోయపల్లి బోర్డు, కిష్టంపేట, తంగళ్ళపల్లి, ఐబి సుభద్ర కాలనీ లను మాదారం పోలీస్ స్టేషన్లో కలిపితే జాతీయ రహదారికి, మరియు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది. తాండూర్ ఐబి మధ్యలో దక్షిణ మధ్య రైల్వే ట్రాక్ ఉండడం వలన ఈ గ్రామాల ప్రజలు తాండూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లాలంటే ప్రత్యేకంగా ఆటో ఇతర వాహనాలను తీసుకొని వెళ్లాల్సి వస్తుంది. తద్వారా సమయం, డబ్బులు వృధా అవుతున్నాయని స్టేషన్కు వచ్చే బాధితులు వాపోతున్నారు. రైల్వే ట్రాక్ అవతల ఉన్న గ్రామాలు తాండూర్, నగరం,గోపాల్ నగర్, రేచినీ, బారేపల్లి గజ్జలపల్లి,అన్నారం,గంపలపల్లి, అచ్చులాపూర్, కొమ్ముగూడెం, కాసిపేట, ద్వారకాపూర్, చంద్ర పల్లి గ్రామాలకు తాండూర్ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉంటుంది. ప్రజల సౌకర్యార్థం గ్రామాలను విభజించాలని తాండూర్ పోలీస్ స్టేషన్కు సబ్ ఇన్స్పెక్టర్ను త్వరగా కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.




## ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం ను ప్రారంభించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి 12 జూన్ జన సముద్రం న్యూస్ ప్రతినిధిచందానగర్ ,తార నగర్ మార్కెట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన %జు౯+ూ జు౦% ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ షోరూం ను ఏర్పాటు చేసిన జగన్మోహనరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు, ఎలక్ట్రిక్ వాహనాల వాడకం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని అన్నారు, వ్యాపారాభివృద్ధి చెంది అనేక శాఖలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి , నవతా రెడ్డి , వెంకట్ , మల్లికార్జున్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న పాఠ్యపుస్తకాలు డ్రెస్సులు పంపిణీ చేసిన గణేష్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని కొండమడుగు జెడ్.పి.హెచ్.ఎస్ మరియు ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,స్కూల్ డ్రెస్ లు విద్యార్థులకు బుధవారం రోజున బీబీనగర్ మండల వైస్ ఎంపిపి వాకిటి గణేష్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అలివేలుమంగ,ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి,సునీత గార్లు మరియు ఉపాధ్యాయులు రమేష్,మల్లయ్య,విద్య కమిటీ చైర్మన్ ఎరుకలి నవ్య మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠశాల పునర్ ప్రారంభం మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

## విద్యా ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేస్తాం హెడ్మాస్టర్ నాగమణి



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 12:- వేసవి సెలవు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో పునర్ ప్రారంభం బోనకల్ మండల పరిధిలోగల చిన్నబిరవల్లి గ్రామపంచాయతీ నందు మండల ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు రాష్ట్ర చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పునర్ ప్రారంభం మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేయటం శుభ పరిణామం. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ నాగమణి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మీద ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పాఠశాలలకు అవసరమైనటువంటి అన్ని సౌకర్యాలు మెరుగు పరచటానికి అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలకు అవసరమైన నిధులను ఇవ్వటం జరిగింది. మన పాఠశాలకు కూడా అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా సుమారుగా 2 లక్షల రూపాయలు మంజూరై అట్టి డబ్బు ద్వారా పిల్లలకు తాగునీటి సౌకర్యం, బాల- బాలికలకు వేరువేరుగా టాయిలెట్ సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, స్కూల్ మైనర్ రిపేర్లు, అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా స్కూల్ యొక్క ఎన్రోల్మెంట్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని 60 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇంకొక టీచర్ పోస్టు మంజూరు అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు విద్యతోపాటు ఆటపాటలతో మానసిక వికాసం జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలల్లో భట్టి విధానం వల్ల పిల్లల యొక్క మానసిక స్థితి దెబ్బతింటుందని, ఈ సంవత్సరం నుంచి కార్పొరేట్ స్కూల్స్ దీటుగా ఇంగ్లీష్ మీడియం, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇట్టి సౌకర్యాన్ని గ్రామ ప్రజలు తమ పిల్లలను బడిలో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు సునీత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అనూష , ఎఫర్ట్ సంస్థ నిర్వాహకరాలు నరసమ్మ, మాజీ ఉప సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్ రావు, గ్రామ పెద్దలు చంద్ర వెంకటరావు, బుద్ధ భూపాల్, జర్నలిస్ట్ మర్సకట్ల సంజీవరావు, అంగన్వాడి టీచర్స్ ఎం నాగలక్ష్మి, ఎం అమ్మ ఆదర్శ కమిటీ మెంబర్స్, పాఠశాల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన వైస్ ఎంపీపీ తంగేడ నగేష్

ఎల్కతుర్తి జూన్ 12 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో బుధవారం రోజున జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు నూతన విద్య సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా పాఠ్య పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేసిన ఎల్కతుర్తి మండలం వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య ఉపాధ్యాయులు చైర్మన్ స్వప్న . మాజీ ఉప సర్పంచ్ సంకీర్తన ప్రహ్లాద్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు




యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.బుధవారం బీబీనగర్ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం కమిటీల సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాలుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని సిపిఎం ముఖ్యమైన నాయకత్వానికి రెండు రోజులపాటు రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ప్రధానంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు కోసం ప్రజల్ని పోరాటాలకు సిద్ధం చేయడానికి,యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల సమస్యలు,కాలువల సమస్యలు , మూసీ జల కాలుష్యం,విద్య,వైద్యము,ఉపాధి తదితర సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తీసుకోబోవు ఉద్యమాల గురించి కార్యకర్తలకు సరైన అవగాహన కల్పించడానికి ప్రస్తుత దేశ రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పులు దానికి అనుగుణంగా తీసుకోబోయే పోరాటాల గురించి కార్యకర్తలను రాజకీయంగా సిద్ధం చేయడానికి ఈ క్లాసులు నిర్వహిస్తున్నామని నర్సింహ తెలియజేసినారు.ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య ,పోతినేని సుదర్శన్,రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ ,మిరియం వెంకటేశ్వర్లు బోధిస్తారని ఈ క్లాసులకు ఎంపిక చేసిన సిపిఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరినారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాటి దేవెందర్ రెడ్డి,టంటం వెంకటేష్ మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి ,బాలబోయిన జంగయ్య,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నుంచి బోనకల్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 12:- బుధవారం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్ బస్సులో చింతకాని మండలం జగన్నాధపురం వరకు పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులో టికెట్ కొని సామాన్యుడిగా ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు రవాణా సౌకర్యం గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహాలక్ష్మి పథకం అమలవుతున్న వివరాలను ప్రయాణికులతో నేరుగా మాట్లాడి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలి

## రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య...




జనసముద్రం// ప్రతినిధి// మునగాల//రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని నకిలీ విత్తనాలను నియంత్రించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(%సూ×ఖమీ%) ఆధ్వర్యంలో మునగాల తాసిల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక నిర్దిష్టంగా ప్రకటించకపోవడం సరి అయినది కాదని ఆయన అన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు అందకపోవటంతో రైతాంగం బయట కల్తీ విత్తనాలు కొనుక్కోవలసిన పరిస్థితికి నెట్టివేయబడుతున్నారని అన్నారు. సేంద్రీయ ఎరువులుగా ఉపయోగపడే జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి విత్తనాలను సరిపడ ఇవ్వలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అన్ని సబ్సిడీపై అందించాలని రైతుబంధు వెంటనే ఇవ్వాలని, రైతాంగానికి వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకి ఉచితంగా ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎడమ కాల్వపై ఉన్నటువంటి లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలని, చిన్న కాల్వలను తక్షణమే మరమ్మతులు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకరావు, డివిజన్ నాయకులు ధరావత్ సైదా, లక్ష్మి నర్సు, డి రవి, ఉదయగిరి, కామల్ల నవీన్, నాగేష్ బ్రహ్మం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## 2024, 25 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం

జనశముద్రం జూన్ 12 వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలికలు) వనపర్తి జిల్లా 2024ు 25 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ వచ్చారు. ఉన్నత పాఠశాల (బాలికలు) 2024 -25 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవానికి విద్యార్థినులకు బుక్స్ నోట్ బుక్స్ స్కూల్ డ్రెస్సు పంపిణీ చేయడం జరిగింది.తెలంగాణలో 2024 - 25 విద్యా సంవత్సరం ఈరోజు ప్రారంభమైనది కావున విద్యార్థిని విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ నోట్ బుక్స్ స్కూల్ డ్రెస్సెస్ కావలసిన అన్ని వసతులు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేయడం జరిగింది విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.



## ప్రభుత్వ బడులుపేద విద్యార్థుల పాలిట సరస్వతి గుడులు

### విద్య తోనే అభివృద్ధి సాధ్యం

### ప్రతి నాయకుడు ఒక్క బాధ్యతో విద్యార్థిని పాఠశాల లో చేర్చాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 12 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ మాట్లాడుతూ.... గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చదువుతూనే నాగరికతని... నాగరికతతోనే ..అభివృద్ధి సాధ్యపడుతుందని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు . ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని బడిబాట కార్యక్రమాన్ని పెట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణలో గత బి ఆర్ఎస్ హయంలో 6000 పాఠశాలలు మూతపడినట్లు తెలిపారు నేడు ప్రతి పాఠశాలను తెరిచి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నాడు తెలిపారు రామన్న రోజుల్లో మెగా డీఎస్సీ ని వేసి నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం చక్కటి వాతావరణంతో విద్యార్థుల విద్యను అభ్యసించాలని వారికి తగ్గట్టు విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమాల్లో బోధించాలని కోరారు. పాఠశాల ప్రహరీకి ఎస్టిమేషన్ వేసి నిధులు మంజూరు చేస్తానని, 10/10 జిపి సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి పాఠశాలకు ఒక విద్యార్థిని చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల బస్సులు గ్రామాల్లో తిరగకుండా రాకుండా చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో.... డీఈఓ అశోక్ డి ఆర్ డి ఏ పి డి బసవరాజ్ ఎంఈఓ బోయిని లింగయ్య అమ్మబడి కమిటీ చైర్మన్ దొంగరి గోవర్ధన్ ఓరుగంటి సత్యనారాయణ ప్రవీణ్ రెడ్డి నల్లు రామచంద్రారెడ్డి సుజన్ కుమార్ ,రాంబాబు





## కిడ్జి పాఠశాలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

### ఘన స్వాగతం పలికిన కిడ్జి పాఠశాల ఉపాధ్యాయుల బృందం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:12 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునః ప్రారంభం కానున్న సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని భాగ్య లక్ష్మి నగర్ లో నూతనంగా నిర్మించిన కిడ్జీ పాఠశాలను ప్రారంభించి,పాఠశాల యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలిఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సి పి ఐ ప్రధాన కార్యదర్శి పల్లా నర్సింహా రెడ్డి,ఎంపీపీ జాని యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనుస్, జడ్ పి టీ సి బుజ్జి లచ్చీరాం నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచ్ రాములు, కౌన్సిలర్ ఇలియజ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 12 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి దానిని ఉద్దేశించి జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు మాట్లాడుతూ... ప్రత్యేక అధికారులు గ్రామాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు వర్షాకాలంలో రైతులకు విత్తనాలు ఎరువులు సకాలంలో అందించాలని తెలియజేశారు ఈరోజు నుండి పాఠశాలలు విద్యాసంస్థలు ప్రారంభం చేసి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు రాత పుస్తకాలు అదేవిధంగా ఏకరూప దుస్తులను అందించి విద్యార్థులకు అన్ని విషయాలలో అవగాహన కలగజేస్తూ ప్రగతి పథంలో నడవాలని సూచించారు ఈ విధంగా అన్ని శాఖ సంబంధిత అధికారులను ఆ సమస్యలను నివృత్తి చేస్తూ అడిగిన సమస్యలకు సమాధానం తెలియజేశారు ఈ కార్యక్రమంలో... మండల పరిషత్ అధ్యక్షురాలు గుండ గాని కవిత రాములు గౌడ్ తహసిల్దార్ యాదగిరి రెడ్డి ఎంపీడీవో శేషు కుమార్ ఎంపీ ఓ భీమ్ సింగ్ నాయక్ జూనియర్ అసిస్టెంట్ జిలాని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ప్రమోషన్లు మరియు బదిలీలో పారదర్శకతను పాటించాలి. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 12 తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ మానుకోట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ప్రమోషన్లు మరియు బదిలీలలో పారదర్శకతను పాటించి ఎవరికి నష్టం కలగకుండా చూడాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ని కోరడం జరిగింది.



## ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు స్కూల్ డ్రెస్సులు పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని చిన్నారావుల పల్లి జెడ్.పి.హెచ్.ఎస్ మరియు ప్రాథమిక పాఠశాలలో. భట్టుగూడలోని జెడ్.పి.హెచ్.ఎస్ మరియు ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేస్తున్న పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్, స్కూల్ డ్రెస్ లు విద్యార్థులకు బుధవారం రోజున అందజేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో బీబీనగర్ మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,భట్టుగూడ మాజీ సర్పంచ్ గేగేలపల్లి మాధవి పురుషోత్తం రెడ్డి,ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం,చిన్నారావులపల్లి పంచాయితీ కార్యదర్శి శ్రీవాణి,భట్టుగూడ కార్యదర్శి ఎండీ.జాకీర్,విద్య కమిటీ చైర్మన్లు అంబేపు జయమ్మ,సోమరాపు అండాలు,మక్తాల హారిక తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా,,భుక్యా ఉమా మురళి నాయక్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 12మహబూబాబాద్ శాసనసభ్యులు పుణ్య దంపతులు డా,, భూక్యా ఉమా మురళి నాయక్.పెళ్లిరోజు వేడుక పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో స్థానిక కోర్టు వద్ద, డా,, బిఆర్ అంబెడ్కర్ అవారణలో పిపిసిసి ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసులిఆధ్వర్యంలో.. కేక్ కట్ చేసి సం బరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్బంగా రాందాసుమాట్లాడుతు..మహబూబాబాద్ నియో జకవర్గంలో ఎమ్మెల్యే అనునిత్యం ప్రజా సేవలో ప్రజలకు అందుబాటులో ఉంటు అనునిత్యం ప్రజల కోసం పరితపించే గొప్ప నాయకుడు లిడా,, భూక్యా మురళి నాయక్ అటువంటి వ్యక్తి మహబూబాబాద్ నియోజకవర్గానికి దొరకడంలిఅదృష్టమని మాట్లాడడం జరిగిందిఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ, జాకీర్ హుస్సేన్, చిత్తరి సోమన్న, బాలరాజు, హుస్సేన్,మియ, అలిం, మహేష్, పాల్గొన్నారు..



## సంక్షేమాన్ని కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :12 దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన కొండభీమనపల్లి గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,అర్హులైన 57 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అనంతరం డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీకి సందర్శించి, వచ్చే నెల 12 వరకు మధ్యంతరంగా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.పేదల సొంత ఇంటి కళను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాని యాదవ్, జడ్ పి టీ సి అరుణ సురేష్ గౌడ్, ఆర్ డి ఓ శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనుస్,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్12: ప్రతినిధిప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.బుధవారం రోజున మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ విచ్చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు పునః ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జిల్లా లో మౌలిక వసతుల కల్పనకు 12 కోట్ల రూపాయలు మంజూరీ చేయడం జరిగిందన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ,యూనిఫామ్స్ లను విద్యార్థుల కు పంపిణీ చేశారు.తమ పిల్లలను ఉన్నత విద్య వైపు మళ్ళించి ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించాలని సూచించారు. గ్రామ పెద్దల సహకారంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాలలను పూర్తిగా బలోపేతం చేయాలన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం వలన ఉన్నత స్థాయిలో ఉన్నానని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందువలన తమ పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడితో చదువు సంస్కారం రాదని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా మంచి విద్యను అందిస్తారని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పాఠశాలలో పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన లక్ష్మీ ప్రసన్నకు సర్టిఫికెట్ అందజేశారు. ఆడపిల్లలు మంచి ఫలితాలు సాధిస్తున్నారని, మగ పిల్లలు కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు



ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదివేందుకు గ్రామ పెద్దలు,పిల్లల తల్లిదండ్రుల సహకారం అందించాలని సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ పునః ప్రారంభ పాఠశాలకు వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని గత సంవత్సరం ఈ పాఠశాల నుండి 10 పాయింట్స్ వచ్చాయని అదే స్ఫూర్తితో ఇంకా చాలా మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నాను . ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమై విద్య అందిస్తున్నామని తెలిపారు. అవగాహన కలిగిన ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పాఠశాలలు తయారు చేయడం జరిగిందని ,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాంబశివరావు, స్పెషల్ ఆఫీసర్ రేఖ మేరీ, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎమ్మార్వో శైలజ, ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఎన్టీఆర్ స్టేడియంలో.. లావుడ్య నిఖిత 10 శాలువాతో సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 12 జిల్లాలోని 102 ప్రభుత్వ పాఠశాలల్లో నుండి 3000 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలకు హాజరుకాగా.. ఒక విద్యార్థిని మాత్రమే జడ్.పి.హెచ్.ఎస్ ఈదులపూసపల్లి లో చదివిన లావుడ్య నిఖిత 10 జిపిఏ పొందిన సందర్బంగా మెమంటో, శాలువాతో సత్కరించి.. ఆక్సిఫోర్డ్ డిక్షనరీ, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని కూడా అందించడం జరిగినది. పై కార్యక్రమానికి నామిరెడ్డి వెంకటరెడ్డి గారు అధ్యక్షత వహించారు. ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్ సమన్వయకర్త సోమ విష్ణువర్ధన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుకు పేదరికం, కులం, మతం అడ్డు కాదని నికిత నిరూపించిందని మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని సివిల్స్ వరకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమం లో కాళోజి వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు పట్టాభి లక్ష్మయ్య, మద్దెర్ల రాజన్న, పూజారి వెంకటేశ్వర్లు, జగదీష్, వెంకటేశ్వర్లు, బద్రు శ్రీహరి, వేముల రవీందర్, యాకయ్య, అవునూరి రవి, దేవుడి మధుసూదన్ రెడ్డి, మేడ వెంకట్, కుర్ర మహేష్, ఉపేందర్, వెంకన్న, ప్రభాకర్, కోడెమ్ విద్యాసాగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పూజారి వీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందుకున్న బీసీ ఉద్యమ నేత చోల్లేటి భాస్కరాచారి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:12 దేవరకొండ పట్టణానికి చెందిన గాంధీ బజార్ వాసి అయినా చోల్లేటి భాస్కరాచారి జూన్ 10 వ తేదీన మహారాష్ట్రలోని పూణే నిర్వహిం చిన బహుజన వెస్టర్న్ రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా వెస్ట్రన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద బీసీ ఉద్యమ నేత చోల్లేటి భాస్కరాచారి మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు. గత 45 సంవత్సరాలుగా సామాజిక సేవ చేసినందుకు గాని అవార్డును గుర్తించి అందించారు.అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరైనారు అని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సమాజక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేశానని తెలిపారు.




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా నాలుగోసారి ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర టీ డీ పీ ఉపాధ్యక్షులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 12 చంద్రబాబు గారి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం గారు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంత్ రావు గారు, నియోజకవర్గ ఐ టీ డీ పీ అధ్యక్షుడు అనుమోలు సతీష్, వట్టి కొండ మోహన్ రావు, మైనీడి జగన్ మోహన్ రావు,యూత్ నాయకులు మట్టూరి దుర్గ, గద్దల రాజా,అంగడాల గోపీనాథ్ పాల్గొన్నారు.



## యాదవుల గొర్రెల కోసం చెల్లించిన నగదును తిరిగి చెల్లించాలి జిల్లా పశుసంవర్ధ శాఖ అధికారి సుధాకర్ కి వినతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 12 తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా యాదవుల నగదును తిరిగి చెల్లించాలి జిల్లా పశుసంవర్ధ శాఖ అధికారి సుధాకర్ సార్ ఈ రోజు కలెక్టర్ కార్యాలయంలో పాల్గొని గత ప్రభుత్వంలో యాదవులు గొర్రెల కోసం చెల్లించిన నగదును తిరిగి చెల్లించవలసిందిగా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ మరియు జిల్లా యాదవుల తరఫున తమని వేడుకుంటున్నాం ఇట్టి విషయం పైన గతంలో చాలాసార్లు కలిసి మీ దృష్టికి తీసుకో రావడం జరిగింది ఇట్టి నగదు విషయం పైన మా యాదవులు వడ్డీకి తెచ్చి బంగారం బంగారం తాకట్టు పెట్టి తీసుకొచ్చి కట్టినవి వడ్డీలు కట్టలేక మా యాదవులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది ఇట్టి విషయంపై ఏ విధమైనటువంటి స్పష్టత రాలేదు దయచేసి మా యాదవుల నందు దయవుంచి ఈ యొక్క విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి యాదవులకు నగదును చెల్లించే విధముగా త్వరగా పరిష్కరించాలని జిల్లా యాదవుల తరుపున మరియు తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ తరఫున జిల్లా పశువు సమర్థశాఖ అధికారికి సుధాకర్ కి సూత్రపు రాజు యాదవ్ వినతిపత్రం రూపంలో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్, పట్టణ కార్యదర్శి పెద్ద బోయిన రవి యాదవ్, జిల్లా విలేకరుల సంఘం కన్వీనర్ మధు యాదవ్ నూకల రాకేష్ యాదవ్ గుమాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు




## వేసవి సెలవుల అనంతరం తిరిగి పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో వేమునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఘనస్వాగతం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 12 ఆకర్షణీయమైన రంగులతో స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. మామిడి ఆకు తోరణాలు, బెలూన్లతో పాఠశాలను ఆకర్షణీ యంగా తీర్చిదిద్దారు. పాఠశాలకు వస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు పూల గుచ్ఛాలతో ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు చీకటి ఉపేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాల ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఉచితంగా పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చీకటి ఉపేందర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుగులోత్ కవిత, సిహెచ్ స్వామినాథ్ బాబు, బి వాగ్య ,రాచకొండ ఉపేందర్, కే శ్రీనివాస్, వై అశోక్, డి వీరన్న, జి మంజుల, జి శ్రీలత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన రికార్డు రూమ్ ను కలెక్టర్ గౌతమ్ రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు.




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 12: ప్రతినిధిమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన రికార్డు రూమ్ ను కలెక్టర్ గౌతమ్ రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డు రూమ్ లో రెవిన్యూ సెక్షన్ ల కు సంబంధించిన ఫైల్స్ అన్ని రికార్డ్ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఏ బి సి డి ఇ ఎఫ్ అండ్ జి మరియు లా ఆఫీస్ , ఎస్ డి సి ఎల్ ఏ, యు ఎల్ సీ అన్ని విభాగాలకు సంబంధించిన ఫైల్స్ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్మోహన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## శ్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ చేసిన ఎమ్మెల్యే ఎస్. సవిత.

శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ జనసముద్రం న్యూస్ 12,జూన్ రిపోర్టర్ అనిల్ కుమార్ ఆంధ్రప్రదేశ్ 2024 సర్వత్రిక ఎన్నికలలో తెలుగు దేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే గా తన సొంత నియోజకవర్గం లో దాదాపు 33 వేల ఓట్ల మెజారిటీ తి విజయం సాధించి. ఈరోజు శిశుసంక్షేమ శాఖ మంత్రి ప్రమాణం చేసిన సవిత కు. కలిపి పంచాయతీ తెలుగు దేశంపార్టీ నాయకులు కే ఏం ఓబన్న, గొల్లప్ప, నాగరాజు, రామలింగప్ప, అనిల్ కుమార్, రవీందర్, ముత్తప్ప, కసప్ప, నగేష్, ఓబులేసు, పోకృదీన్, సికిందర్, మరియు మహిళలు అభినందనలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పెనుకొండ శాసనసభ్యులు లిశ్రీమతి సవిత శుభాకాంక్షలు..




## చంద్రబాబు ప్రమాణ స్వీకార సందర్భంగా టిడిపి శ్రేణులు ఘనంగా సంబరాలు

చిట్వేలి జనసముద్రం జూన్ 12అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కొత్త బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా టిడిపి శ్రేణులు భారీ ఎత్తున ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తూ చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది అక్కడికి వచ్చిన అతిథులకి మరియు పేదవారికి భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది చంద్రబాబు నాయుడు కి ఆ దేవదేవుడు మంచి జరిగే విధంగా దీవించాలని వారు కోరడం జరిగింది పార్టీ కోసం నిరంతరంగా కష్టపడుతూ పార్టీ రాష్ట్రంలో అధికారం రావడానికి ఒక కార్యకర్తలుగా చిట్వేలి లో అద్భుతంగా పనిచేశారని అందువలనే చిట్వేలలో భారీ మెజారిటీ సాధ్యమైందని కార్యకర్తలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సి కందుల వారి పల్లి మాజీ సర్పంచ్ బాలు రామాంజనేయులు నాయుడు కాకర్ల సుబ్బరాయుడు అలియాస్ లారీ సుబ్బరాయుడు నాగార్జున ఈరా బత్తిన హరిప్రసాద్ హరి ప్రసాద్ మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి సి కందులవారిపల్లి సర్పంచ్ యామల శ్రీదేవి పాల్గొన్నారు





## ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.12. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గుడివాడ నియోజకవర్గం చరిత్రలోనే అత్యధిక మెజార్టీ తో గెలుపొందిన వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ రోజు ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో స్థానిక ముబారక్ సెంటర్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో సయ్యద్ జబీన్, షేక్ ఇబ్రాహీం, మొహమ్మద్ రఫీ, షేక్ కరిమల్ల,షేక్ రబ్బానీ, మౌలాలి,పట్టపు చిన్న, దాసు, బాజీ, అజ్మతుల్ల, మొబీన్, పైడి కోటేశ్వరరావు, చాన, బాజీ, భాష, అన్వర, ఆర్టీసీ సత్తార్, సలీం, మున్న, రియాజ్, ఆయుభ, మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనరు.

## తెలుగుకు వెలుగులు నింపిన కవి సినారె

జన సముద్రం న్యూస్,12 జూన్,అనంతపురం.తెలుగు జాతి మనది రెండుగా వెలుగు జాతి మనది అని కీర్తించిన అభ్యుదయ కవి, రచయిత ,విమర్శకుడు సినీ గేయ రచయిత , జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, తన సాహిత్యం నిండా మనిషిని కేంద్ర బిందువుగా చేసుకొని మానవతావాదంతో రచనలు చేసిన గొప్ప సహృదయ మానవతావాది నారాయణ రెడ్డి గారు అని పలువురు వక్తలు కొనియాడారు.మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ లో డాక్టర్ సి నారాయణ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు సాహితీవేత్తలు ఘనంగా నివాళులర్పించారు.సినారేగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి గారు సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి అత్యున్నత పురస్కారమైన జ్ఞానపీఠ పురస్కారం పొందే స్థాయికి ఆయన ఎదిగిన తీరు పలువురికి ఆదర్శం అని జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్ నాగ లింగయ్య కొనియాడారు.1953లో నవ్వని పువ్వు , జలపథం కావ్యాల ద్వారా సాహితీ లోకంలోకి ప్రవేశించిన నారాయణ రెడ్డి గారునాగార్జున సాగరం, కర్పూర వసంత రాయలు, మట్టి మనిషి ఆకాశం, అజంతా సుందరి, రుతు చక్రం, ఇంటిపేరు చైతన్యం, నడక నా తల్లి, ప్రపంచపదులు, సినారె గజల్స్, వంటి అనేక కావ్యాల ద్వారా తెలుగు సాహిత్యాన్ని సుసంపనం చేసిన వ్యక్తి అని కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అకాడమిక్ కన్సల్టెంట్ గా



విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నానీల నాగేంద్ర ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పూజారి ఈరన్న, అనంత సాహితీ ప్రస్థానం అధ్యక్షులు గంగిరెడ్డి , అశ్వర్థరెడ్డి డాక్టర్ ఉమార్ అలీషా సాహితీ సమితి జిల్లా అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టి వి రెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విద్యార్థులు నిమ్మల వరప్రసాద్ , అనిల్, విశాలాంధ్ర బుక్. హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్ , చెట్ల ప్రవీణ్, సాకే గంగాధర్ తదితరులు హాజరై సినారె గారికి నివాళులర్పించారు.

## ఎన్డీఏ కూటమి శాసనసభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం

### ఘనంగా జరిగిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ జన్మదిన వేడుకలు.

జనసముద్రం న్యూస్, జూన్ 12, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.మండలంలోని ముటుకూరు గ్రామంలో గల ఎస్సీ( మాదిగ) కాలనీలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలోది.12-06-2024 అనగా బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు కి అలాగే మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి కి, ఎన్డీఏ కూటమి శాసనసభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి అభినందనలు తెలి యజేయడం జరిగింది .అలాగే దళిత బహుజన సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు, అంబేద్కర్ వాది దళిత బహుజన , బడుగు బలహీన వర్గాల నాయకుడుకుక్కమూడి ప్రసాద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగా బ్రహ్మయ్య ,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ , ముటుకూరుఏ ఈ ఎల్ సి చర్చి పాస్టర్ రెవరెండ్ పేరుపోగు ఏసురత్నం మాట్లాడటం జరిగింది.అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు లింగా బ్రహ్మయ్య దొండపాటి చెన్నయ్య దొండపాటి అనంతరామయ్య, లింగా సాంబయ్య, జనసేన పార్టీ దుర్గి మండల అధ్యక్షులు



తోటకూర శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు నర్రా సుబ్బారావు, దొండపాటి అచ్చయ్య, మాచర్ల యోహాను మాచర్ల దేవదానం ,మాచర్ల ప్రసాదు, మాచర్ల లోకయ్య మాచర్ల సామేలు ,మాచర్ల రవీంద్రబాబు,పులిమెల అబ్రహం,కుక్కమూడి కోటేశ్వరరావు,కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి బద్రి బోనిగే రమేష్ బాబు మాచర్ల వెంకటరామయ్య,మాచర్ల సామలు, మాచర్ల ఇశ్రాయేలు మాచర్ల వసంత్ పాస్టర్ రెవరెండ్ పేరుపోగు యేసురత్నం,దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, మాచర్ల దానమ్మ మాచర్ల సత్యవతి,,కుక్కమూడి ప్రమీల మాచర్ల భాగ్యమ్మ,తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు .

## ఏ.పీ .సీ .ఎం .చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా మహోన్నత అన్నదానం

### ఎన్డీఏ కూటమి రాష్ట్ర యువ నాయకులు పాణ్యం లోకేష్ బాబు

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 12ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రపంచం గర్వించదగ్గ చారిత్రాత్మక ఘన విజయం సాధించి 12/06/2024న నారా చంద్రబాబు నాయుడు నాలుగవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా , సినీ హీరో జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం 20 సంవత్సరాల తర్వాత ఎన్డీఏ కూటమి యువ శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఘన విజయం సాధించిన సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారి అభిమానులు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు మరియు బాటసారు లకు దాదాపు 180 మంది పేద ప్రజలకు మహోన్నత అన్నదానం జరిపించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుటకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయుర్ ఆరోగ్యాలతోనూ అష్ట ఐశ్వర్యాలతోనూ భోగభాగ్యాలతోనూ జీవితకాలమంతా వర్ధిల్లాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జీవిత కాలమంతయు ఆయుర్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో ఉన్నత రాజకీయ పదవులు వారిని వరించాలని మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారు జీవిత కాలమంతయు మంచి ఆరోగ్యవంతులుగా సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతోనూ ముక్కోటి దేవతల ఆశీస్సులు ద్వారా నిత్య ఉన్నత రాష్ట్రస్థాయి రాజకీయ విజేయులుగా వర్ధిల్లాలని మరియు రైల్వే కోడూరు ఎన్డీఏ కూటమి యువ శాసనసభ్యులు జీవిత కాలమంతయు ఆయుర్ ఆరోగ్యవంతులుగా ఉన్నత స్థాయి రాజకీయ పదవులు వారి కీ వరించాలని మరియుముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర





యువ ఎన్డీఏ కూటమి టిడిపి నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారికి ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల చైర్మన్ వీరికి వరించాలని వారి అభిమానులు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు మహోన్నత అన్నదానం జరిపించారు.

## కురువ సవితమ్మకు మంత్రి పదవి ఇవ్వడంపై హర్షం కర్నూలు జిల్లా కురవ సంఘం



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : ఎమ్మెల్యే సవితమ్మకు మంత్రి పదవి కేటాయింపు పై హర్షం వ్యక్తం చేస్తూ, చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపిన కర్నూలు జిల్లా కురవ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి ఎం .కే .రంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బి .వెంకటేశ్వర్లు, పెద్దపాడు ధనుంజయ మాట్లాడుతూ రాష్ట్రంలో కురువల కు నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. పార్టీ అధికారంలోకి రావడానికి అత్యధికంగా, నమ్మకంగా కృషిచేసిన కులం ఏదైనా ఉందా అంటే అది కురువ కులమని వారు పేర్కొన్నారు. మా కష్టానికి ఫలితంగా నామినేటెడ్ పదవుల్లో కురువలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



## చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం సందర్భంగా బాణాసంచా కాల్చిన టీడీపీ, జనసేన శ్రేణులు

జనసముద్రంన్యూస్, జూన్ 12, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని యర్రబాలెం గ్రామంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచా కాలుస్తూ జై చంద్రబాబు, జై జై తెలుగుదేశం , జై బ్రహ్మారెడ్డి జైజై బ్రహ్మారెడ్డి అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు . సుమారు గంట సేపు బాణాసంచా కాలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు . ఈ కార్యక్రమంలో యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి సహకరించాలి....కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు.... విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జోన్.12.కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు..... చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపిన రాము. గుడివాడ నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో విజయం సాధించిన వెనిగండ్ల రామును ఆలింగనం చేసుకుంటూ..... ఆత్మీయ అభినందనలు తెలిపిన కేంద్ర మంత్రి చంద్రశేఖర్ గుడివాడ స్థితిగతులను....కేంద్రమంత్రి చంద్రశేఖర్ కు వివరిస్తూ ఆయనతో సమావేశమైన రాము.గుడివాడ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే రాముకు హామీ ఇచ్చిన.... కేంద్ర మంత్రి చంద్రశేఖర్. చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపిన..... ఎమ్మెల్యే రాము.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్గుడివాడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ధ్యేయంగా పనిచేస్తా. కేంద్ర..... రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాను. నేను ఆల్రెడీ యాక్షన్ ప్లాన్ లోకి దిగిపోయాను... ఏడాదిలో తన మార్కు అభివృద్ధి ఏంటో గుడివాడ ప్రజలకు..... ప్రోగ్రెస్ తో సహా చూపిస్తాను. గుడివాడ అభివృద్ధి మరియు ప్రజలకు మంచి చేయడంలో కులమత పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.

## అత్యాచారానికి గురైన పండు ముదుస పరామర్శించిన.. చందు నాయక్ జన సేన పార్టీ నాయకులు

జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:12
దేవరకొండ నియోజకవర్గం చిత్రియాల గ్రామంలో చాట్ల బలరాం చేతిలో అతీ క్రూరంగా కేతపల్లి బాలమ్మ అత్యాచారం గురైంది .ఈ విషయం గ్రామ పెద్దలు జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ కి తెలియజేయడంతో హటాహుటిన తన సభ్యులతో వచ్చి బాలమ్మ ను పరామర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. కేతపల్లి బాలమ్మ 85 సంవత్సరాలు నిండిన పండు ముసలమ్మ అని చూడకుండా అతి దారుణంగా తనను అత్యాచారం చేయడం దారుణం అని అన్నారు. ఇట్టి విషయాన్ని అధికారులు పట్టించుకోకుండా మాకేమి ఎరగనట్టు నిర్లక్ష్యం వహించడం దారుణమని అన్నారు. అగ్రకులాలకు ఒక న్యాయం, దళితులకు ఒక న్యాయం, అత్యాచారం చేసిన చాట్ల బలరాం ను రోడ్డుపై తీసుకువచ్చి అందరి ముందు షూట్ చేసి చంపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనియెడల కుల సంఘాలతో గిరిజనులు దళితులు ఏకమై రాస్తారోకలు ,ధర్నాలు, నిర్వహిస్తామని హెచ్చరించారు


ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## పార్కింగ్ ఏరియా షెడ్ మరియు పోలీస్ డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన నూతన విశ్రాంతి హాలును ప్రారంభించారు.

### రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూన్ 12:
రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో పార్కింగ్ ఏరియా షెడ్ మరియు పోలీస్ డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన నూతన విశ్రాంతి హాలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖలో పనిచేస్తున్న అన్ని విభాగాల సిబ్బందిలో డ్రైవర్ల పాత్ర కూడా ఎంతో ఉందని, క్రమశిక్షణతో పని చేస్తున్న సుశిక్షితులైన డ్రైవర్ల వల్లనే అధికారులు మరియు సిబ్బంది నిర్దేశిత గమ్యాలకు త్వరగా చేరుకుంటున్నారని ప్రశంసించారు. అందుకే కమిషనర్ కార్యాలయ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్లుతమ తీరిక సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి ప్రత్యేక హాలును ఏర్పాటు చేసినట్టు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ ఎస్ఓటి మురళీధర్, మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యులు నరసింహ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.12,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన రోడ్డ శ్రీనివాస్ తండ్రి మాజీ గ్రామపంచాయతి వార్డు సభ్యులు రొడ్డ నరసింహ గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హజరైన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,ఆర్యవైశ్య మహసభ జిల్లా అద్యక్షులు మల్లగారి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్,టంటం రాఘవేందర్,సామల వేణు,నాయకులు ఎండి మోయిన్,కాసుల రఘునందన్ గౌడ్,తుమ్మల నరసింహారెడ్డి,పొట్ట నవీన్ కుమార్,



గోరుకంటి మహేష్,కాసుల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ్ రథయాత్ర మహిళా విభాగం కమిటీ ఏర్పాటు




జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:12
శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పూరి జగన్నాథ్ రథయాత్ర మహిళా విభాగం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి చైర్మన్, నీలా పాండరయ్య, అధ్యక్షులు, చిదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు, కోశాధికారి, పెండెకర్ నాగేశ్వరరావు, తాడిశెట్టి సుదర్శన్, సముద్రాల ప్రభాకర్ ,బిక్కుమల్ల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని పూరి జగన్నాథ్ రథయాత్ర మహిళా చైర్మన్ గా చేరిపల్లి విజయలక్ష్మి గారిని మరియు కో చైర్మన్ గోవింద్ శైలజ , అధ్యక్షులు గుమ్మడవల్లి మహాలక్ష్మి , ప్రధాన కార్యదర్శి మోర శ్రీదేవి , కోశాధికారి బెలిదే మాధవి , ఉపాధ్యక్షులుగా ఆలంపల్లి పద్మ, శ్రీదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరితోపాటు మరో 50 మంది మహిళలను కార్యదర్శులుగా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

## ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 12:
12 6 2024 రోజు న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం స్థానిక హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద సంధ్యల వెంకన్న మహాత్మ జ్యోతిరావు పూలే కమిటీ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ చందుపట్ల జనార్ధన్ గారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ జూన్ 12 2002 రోజున వ్యతిరేక దినోత్సవం బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని మొట్టమొదటి గా జెనీవా పట్టణంలో ప్రకటించింది అని తెలియజేస్తూ భారతదేశానికి స్వాతంత్రము వచ్చి 77 సంవత్సరాల అవుతున్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థను రూపుమాపకపోవడం విచారకరమని తెలుపుతూ 14 సంవత్సరాల లోపు బాల బాలికలందరికీ నిర్బంధ



ప్రాథమికప్రాథమికఉచితవిద్యను అందించాల్సినటువంటి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉన్నదని గుర్తు చేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో పీ. లతా రెడ్డి,చంద గాంధీ,పాక సతీష్, జయరాజ్,తాళ్ల పెల్లి అమరేందర్, ములుగు రమేష్ ,పసుల స్వామి, భువనచంద్ర సింగపురం భద్రన్న అంకుష్ ,ఏనురి అశోక్, ఏనుగుల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## రాధక్క ఆశయాలను కొనసాగిద్దాం న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూన్ 12
మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో రాధక్కకు నివాళులర్పించారు
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**
గోదావరి లోయ ప్రతిఘటనా పోరాట యోధురాలు, సిపిఐ (ఎం-ఎల్)సీనియర్ నాయకురాలు కామ్రేడ్ రాధక్క (86)అలియాస్ అక్కినేని నిర్మల ఈ రోజు హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. తెలుగు నేల పై జరిగిన మహోత్తర విప్లవ పోరాటం లో ఆమె దశబ్దాల తరబడి అవిశ్రాంతంగా పోరాడారు. అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగా గోదావరి లోయ విప్లవ ప్రతిఘటనా పోరాటం లో ఒక ముఖ్య భూమికను పోషించారు. పొలిటెక్నిక్ విద్య ని అభ్యసించిన రాదక్క చిన్న వయస్సులోనే కమ్యూనిస్ట్ విప్లవ రాజకీయాలకు ఆకర్షతులయ్యారు. విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారు.
సిపిఎం నుండి, దాని పార్లమెంటరీ రాజకీయాలు ఈ దేశ విముక్తి కి సరిపోవని తెగేసి చెప్పి, దాని నుండి విడగొట్టుకుని కమ్యూనిస్ట్ విప్లవ కారులు సాయుధ విప్లవ బాటను ఎంచుకుని 1970 ప్రాంతంలో అడవి బాట ను ఎంచుకున్నారు.కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి తో పాటు అనేక మంది విప్లకారులు అడవుల్లోకి తమ పనిని మార్చుకున్నపుడు రాధక్క కూడా కొంత మంది మహిళా కామ్రేడ్స్ తోకలిసి వారితో వెళ్లారు.
అప్పటి నుండి అడవుల్లోని, కొండల్లోని సమాజం



లోని అట్టడుగున జీవిస్తున్న ఆదివాసి, గిరిజన, బడుగు వర్గాల పేద ప్రజలకు భూమి కావాలని తెగించి సాయుదంగా పోరాడుతున్న ఆనాటి అన్నల పార్టీ అయిన విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ లో క్రియాశీలకంగా పోరాడారు. ఈ క్రమంలో లెక్కలేనన్ని కష్టాలకు,నష్టాలకు, ఇబ్బందులకు గురయ్యారు.
ఆ క్రమంలో లోనే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రాధక్కలు జీవిత సహచరులయ్యారు.
ఈ ఉద్యమ క్రమంలోనే ఆనాటి సిపిఐ (ఎం-ఎల్) పార్టీ లో 1984 లో చీలిక సంభవించింది. ఆ చీలికలో కామ్రేడ్ రాధక్క సీపీ, రాజన్న, మధుసూదన్ రాజ్ వైపు నిలిచి ముఖ్య నాయకురాలుగా ఉన్నారు. "ప్రతిఘటన" గా ఆ సంస్థ ఫణిబాగ్చి వర్గంగా చీలిపోయినపుడు రాధక్క తో పాటు మధుసూదన్ రాజ్, బలుదేవ్ సింగ్, కృష్ణదేవ్ సేథి లు బలంగా నిలిచారు.
ఉద్యమ క్రమంలో రాధక్క ఆయుధాలతో పట్టుబడి అరెస్ట్ అయ్యారు. జైలు జీవితాన్నీ గడిపారు. ఇటీవలి కాలం లో అనారోగ్యంతో రాధక్క పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు.
గత సంవత్సర కాలానికి పైగా కాన్సర్ వ్యాధిన బడి జూన్ 11 న హైదరాబాద్ లోని తన కూతురి ఇంట్లో తుది శ్వాస విడిచారు.
కామ్రేడ్ రాధక్క తన రాజకీయ జీవితంలో,అడవి ఉద్యమం లో లెక్క లేనన్ని కష్టాలకు, నిర్భంధానికి, విమర్శలకు, వివాదాలకు గురయ్యారు.అయినప్పటికి తాను నమ్మిన విప్లవ రాజకీయాల కోసం దృడంగా, నిటారుగా నిలబడ్డారు. నాలుగు దశాబ్దాలకు పైగా క్రియాశీలకంగా కృషి సాగించిన కామ్రేడ్ రాధక్క మరణం పట్ల సిపిఐ(ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆమెకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నది. రాధక్క కుటుంబ సభ్యులకు,మిత్రులకు, ఆ పార్టీ శ్రేణులకు పార్టీ తన సానుభూతి ని తెలియ జేస్తున్నది. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ గుజ్జు దేవేందర్, శివారావు శ్రీధర్, ఇదంపాక శ్రీశైలం, గజ్జి లింగన్న, నరసమ్మ, బట్టు చైతన్య రాకేష్ ,చారి హరీష్ తదితరులు పాల్గొన్నారు
జోహార్ కామ్రేడ్ రాధక్క!
గౌనిఐలయ్యజిల్లాకార్యదర్శి,సిపిఐ(ఎం-ఎల్ )
న్యూడెమోక్రసీ

## విద్యారంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు

**- చొప్పదండి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తాం**
**- విద్యార్థిని ఎలిగేటి సవితకు 5వేల రూపాయల ప్రోత్సాహకం అందచేత**
**- అనంతరం చొప్పదండి క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
బడిబాట కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేసి 10వ తరగతిలో 10జిపిఏ సాధించిన ఎలిగేటి సవితకు 5వేల రూపాయల ప్రోత్సాహకం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యారంగం పైన ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ



చూపుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూళ్లతో పోటీ పడేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి గారిని ఆదర్శంగా తీసుకుని చొప్పదండి నియోజకవర్గంలో విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అడిగిన విధంగా అదనపు తరగతి గదుల నిర్మాణం వెంటనే



చేపట్టడంతో పాటు, ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చొప్పదండి క్రికెట్ ప్రీమియర్ లీగ్ 3వ సీజన్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ శ్రేణులతో పాటు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అనాజిపురంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు కల్పనా శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా
జూన్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలమరియుప్రాథమికపాఠశాలప్రధానోపాధ్యాయుల ఆహ్వానం మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షురాలు మరియు స్థానిక ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్పనా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బీద విద్యార్థులకు ప్రభుత్వము అందిస్తున్న వివిధ రకాల వసతుల గురించి అనగా ఉచిత మధ్యాహ్న భోజనం,రెండు జతలయూనిఫామ్‌లు,అనుభవజ్ఞులైనఉపాధ్యాయుల చే విద్యాబోధన,ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ,ఉచిత నోట్‌బుక్స్‌పంపిణీ,ఆహ్లాదకరమైన వాతావరణము, విశాలమైన ఆటస్థలము,విద్యార్థి సమగ్ర వికాసానికి అధిక ప్రాధాన్యత,ప్రతి విద్యార్థి పై నిరంతర పర్యవేక్షణ,ఉదయము,సాయంత్రంవేళల్లోఅల్పాహారవు,అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం,విస్తార పఠనం కొరకు విలువైన పుస్తకాల తో గ్రంథాలయ నిర్వహణ లాంటి కార్యక్రమాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా మాట్లాడుతూ మన ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మన రాష్ట్ర




ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు మన మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు డాక్టర్ అబ్దుల్ కలాం గారు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసించారని చెప్పారు.అందుకనే ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలంటే మన గ్రామం ప్రజలంతా వారి పిల్లలను మనం ప్రభుత్వ బడులకు పంపించాలని కోరారు.కానీ కొందరు తల్లిదండ్రులు కార్పొరేట్ సిస్టంకు అలవాటు పడి పోటీపడుతూ అప్పులు చేసి ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు.ఇది వారి కుటుంబానికి,సమాజానికి కానీ మంచిది కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ ఎదునూరి మల్లేశం,ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,శ్రీకాంత్,బొల్లెపల్లిఅశోక్,అనిత,కృష్ణ వేణి,సంఘ బంధం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం అతి వేగమే కారణం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ట్రాక్టర్ బైక్ ఢీకొన్న ఘటనలో వలస జీవి దుర్మరణం చెందాడు.. చొప్పదండి ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్ కు చెందిన సతీష్ మారుతి గాడ్ బోలె అనునతడు బతుకుదెరువు కోసం కరీంనగర్ జిల్లా జూలపల్లి గ్రామంలో చికెన్ సెంటర్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని సోదరుడు రామడుగులోని చికెన్ సెంటర్లో పని చేస్తున్నాడు. మంగళవారం రోజున రామడుగులో వారసంత ఉందని అక్కడికి వెళ్లి అతని అన్న దగ్గర ఉండి బుధవారం ఉదయం తన టూవీలర్ బండి మీద తిరిగి వస్తుండగా చొప్పదండి శివారులోని రెడీమిక్స్ ప్లాంట్ వద్ద చొప్పదండి నుండి గుమ్లాపూర్ వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడిపిస్తు బైకును ఢీకొనడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడని మృతికి కారణమైన వారిపై కేసు నమోదుచేసామని ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.



# సినిమా థియేటర్లో ప్రైవేటు పాఠశాల

- అనుమతులనిచ్చిన విద్యాశాఖ లీలలు...
- ఎన్ని డబ్బులు చేతులు మారాయో..
- ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూద్దాంఅనుమతులకు సహకరించిన MEO తర్రి రాములును సస్పెండ్ చేయాలి




జనసముద్రం న్యూస్ మర్రిగూడెం జూన్ 12 గుర్రంపాడు మండల కేంద్రంలో గౌతమి ఉన్నత పాఠశాల గత సంవత్సరం నుండి నడుస్తున్నది. గత సంవత్సరమే ఈ పాఠశాలకు అన్ని వసతులు లేవని, గాలికి లేచిపోయే రేకులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఆటస్థలం, ఫైర్ సేఫ్టీ లేకుండానే, డబ్బులు తీసుకొని ప్రభుత్వం గుర్తింపుకు సహకరించిన మండల విద్యాధికారి తర్రి రాములను సస్పెండ్ చేయాలని ఏబీవీపీ, ఏఐఎస్ఎఫ్విద్యార్థిసంఘాలుజిల్లావిద్యాశాఖాధికారి బి. బిక్షపతికి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. అయినను ఆ పాఠశాలలపై చర్యలు లేవు. తిరిగి ఈ విద్యా సంవత్సరము గుర్రంపోడు మండల కేంద్రంలో ఉన్న పాత సినిమా థియేటర్ తిరుమల టాకీస్ కు మారుస్తున్నామని ప్రచారం నిర్వహిస్తూ, ప్రభుత్వం గుర్తింపునిచ్చిందని యాజమాన్యం తెలియజేస్తుంది. విద్యాశాఖ కండ్లు మూసుకొని గౌతమి పాఠశాలకు గుర్తింపునిచ్చిందా అని ప్రజలు గుసగుసలు మాట్లాడుకుంటున్నారు. మూతపడిన పురాతన సినిమా థియేటర్లో ఎటువంటి గ్రౌండ్ లేకుండా, జీ.వో. నెంబర్ వన్ నియమాలు ఏవి పాటించకుండా గుర్తింపుని ఇవ్వడంలో మర్మమేమిటని?, లక్షల రూపాయలు చేతులు మారి ఉండవచ్చని, విద్యార్థుల జీవితాలతో మరియు ప్రాణాలతో చెలగాడటమేమిటని, దీనికి విద్యాశాఖే సమాధానం తెలపాలని ప్రజలు కోరుతున్నారు.
అనుమతులుసహకరించినఎంఈఓ తర్రిరామలును సస్పెండ్ చేయాలని, అట్టి గౌతమి పాఠశాల అనుమతులను రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖను కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ గారు గౌతమి పాఠశాలపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దమని అన్నారు.

# కొనసాగుతున్న డీఎస్సీ దరఖాస్తు ప్రక్రియ.

## "టెట్" అర్హత సాధించని వారికి ప్రభుత్వం ఉపశమనం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 12 జూన్
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ –2024 దరఖాస్తుల ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.
ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభం కాగా. ఈనెల20వ తేదీతో గడువు ముగియనున్నది. గతంలో ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 17 నుండి31 వరకు టిఎస్.డి.ఎస్.సి నిర్వహించనున్న సంగతి తెలిసిందే.
ఈ రోజున వెలువడిన "టెట్" ఫలితాలలో అర్హత సాధించని వారికి ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. అర్హులు కానీ అభ్యర్థులు వచ్చే "టెట్" కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం




ఇచ్చింది.
అర్హత సాధించిన వారు డీఎస్సీకి ఉచితంగా అప్లై చేసుకోవచ్చని పేర్కొంది.




ఎన్నికల కోడ్ వల్ల టెట్– 2024 దరఖాస్తు ఫీజును ప్రభుత్వం తగ్గించలేకపోవడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.
"టెట్" ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రటరీ) "బుర్ర వెంకటేశం", డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ "దేవసేన" తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యలు వెంటనే అధికారులు పరిష్కరించాలి:ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూన్ 12: జలమండలి సైనిక్ పురి మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ల జలమండలి సంబంధిత డ్రైనేజీ , త్రాగునీరు ప్రజా సమస్యలపై , బస్తీ, కాలనీసంక్షేమసంఘంనాయకులు,ప్రజాప్రతినిధులు , కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్లతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ కి వినతిపత్రం అందజేసి ప్రతి నియోజకవర్గంలో పేరుకుపోయిన డ్రైనేజీ త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలని,అదేవిధంగా బహుళ అంతస్తులకు డ్రైనేజీ , త్రాగునీరు, మౌలిక సౌకర్యాలు లేకుండా అనుమతులు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు . ఇందులో ముఖ్యంగా భరత్ నగర్ కావకూర్ రాజు గృహకల్ప వాసులకు తాగునీరు సౌకర్యం కల్పించాలని, శరణ్ నగర్ , గంగా ఎంక్లేవ్ , ఎం ఈ సి కాలనీ, కావేరి ఎంక్లేవ్, తుర్కపల్లి ,భరత్ నగర్ కౌకూర్ , మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం, యాప్రాల్ నేరేడ్మెట్ వినాయక నగర్ మౌలాలి, కేసిఆర్ బస్తీ హనుమాన్ నగర్, మల్కాజ్గిరి వాణి నగర్ గౌతమ్ నగర్ పలు బస్తీ, కాలనీలలో నెలకొన్న జల మండలి సమస్యలను పరిష్కరించాలని కోరారు.
ఈ యొక్క కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ డీజీఎంలు భాస్కర్ ,సాంబయ్య ,ఆశ్రిత, మేనేజర్లు మల్లికార్జున్, శ్రీనివాస్, నవీన్, రమేష్, మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్ , మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య ,జేఏసీ వెంకన్న , జీకే హనుమంతురావు, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్, ఉస్మాన్, పలు కాలనీ , బస్తి సంక్షేమ సంఘాల నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్కారు బడులకు పెద్దపీట.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరు వంశీ.




జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర
తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం హర్షించదగ్గ విషయమని మండల కాంగ్రెస్ నాయకులు వంశీ కృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారి సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య ప్రమాణాలతో విద్యార్థులకు విద్యను అందించేందుకు అనేక మౌలిక సదుపాయాలకు కార్యాచరణ ప్రారంభించారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాల ప్రారంభం రోజునే పాఠ్య పుస్తకాలను అందించడం విద్యను అందించేందుకు సందర్భంగా మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు పుస్తకాల పల్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఇది పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ఆ విధంగా హామీ నెరవేర్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసి ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,తుమ్మల నాగేశ్వరరావు.

# రిటైర్డ్ టీచర్ పుట్టినరోజు బీద కుటుంబంనకు నిత్యావసర సరుకులు అందజేత

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం




జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:12
దేవరకొండ సభ్యులు నక్క వెంకటేశం రిటైర్డ్ టీచర్ తన 71వ పుట్టినరోజు సందర్భంగా దేవరకొండలో పెండ్లి పత్రికలు పంచె పానుగంటి విశ్వనాదం కుటుంబమునకు 25 కిలోల బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేసినారని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి తెలియజేసినారు. వారు మాట్లాడుతూ మా పెన్షనర్స్ ప్రత్యేక రోజులలో బీదలకు సహాయం చేయడం ఆనందదాయకం అన్నారు. దాత నక్క వెంకటేశం మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం పెద్దలు మా పుట్టినరోజులు గుర్తుచేసి మాకు బీదలకు సహాయం చేసే అవకాశం కల్పించడం ఆనందంగా వుంది అన్నారు.సహాయం పొందిన విశ్వనాథం దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం భాద్యులు పంగునూరు లింగయ్య, యూసుఫ్ షరీఫ్,వనం బుచ్చయ్య, జంపాల యాదగిరి,రావిరాల చంద్రమౌళి, అలంపల్లి శ్రీనివాసులు, పున్న వెంకటేష్ నేత, ముసిని వీరయ్య, ప్రభాకర్ తదితరులు పాలుగోన్నారు.

# దొంగను పట్టుకున్న గ్రామస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.12,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనాజీపురంలో దొంగతనానికి యత్నించిన ముగ్గురిలో ఒకరిని గ్రామస్తులు పట్టుకోవడం జరిగింది.బుధవారం గ్రామస్తుల కథనం ప్రకారం ఉపేందర్ రెడ్డి ఇంట్లో ముగ్గురు దొంగలు చోరీకి యత్నించారు.ఇంట్లో నుంచి భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు కలిసి వారిని పట్టుకునేందుకు రాగా ఇద్దరు పరారయ్యారు.ఒకరిని పట్టుకొని చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారమిచ్చారు.

# వానాకాలం మొదలౌతున్నందున రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలి

## బ్యాంకు మేనేజర్లకు వినతీ పత్రం అందచేసిన రైతు సంఘం నాయకులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మండలంలోని దక్కన్ గ్రామీణ బ్యాంకు మేనేజర్, యూనియన్ బ్యాంకు మేనేజర్ లకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుదవారం రోజున పంట రుణాలపై మెమొరండం కాపీలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి జిల్లా నాయకులు నూనె శేఖర్ మండల కన్వీనర్ నిట్టు శ్రీనివాస్ ఖర్చు లింగయ్య తదితర రైతులు పాల్గొన్నారు

# మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.12,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో చోరీ జరిగింది.ఇంట్లో నిద్రిస్తున్న మహిళల మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగుడు ఎత్తుకెళ్లాడు.
తెల్లవారుజామున 5 గంటలకు ఇంట్లోకి దూరి గొలుసు లాక్కెళ్లాడని బుధవారం బాధితురాలు తెలిపింది.ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు






మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూన్ 12:
గౌతంనగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. బుధవారం ఆమె గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ లో కొనసాగుతున్న నాలానిర్మాణ పనులను మరియు సాయి నగర్ లో కొనసాగుతున్న రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను , పవన్ మోటార్ సమీపంలో కొనసాగుతున్న నాలా నిర్మాణ పనులను ఆమె సర్కిల్ అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతులతో పాటు ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి స్థానిక నాయకులు మహిళలు కాలనీ ప్రజలు వాణి నగర్ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బుధవారం నుంచి సదరం శిబిరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా
జూన్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో సదరం శిబిరాల నిర్వహణ జూన్ నెల కోటాకు క్యాంపు తేదీలను డిఆర్డిఓ విడుదల చేశారు.బుధవారం నుండి స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.స్లాట్ బుక్ చేసుకున్న వారికి సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.శారీరక లోపం (ఆర్థోపెడిక్) కు సంబంధించి ఈనెల 13,20,27 తేదీలల్లో, కంటిలోపం ఉన్నవారికి ఈనెల 13న,మానసిక రుగ్మత కలవారికి ఈనెల 15న,వినికిడి లోపం ఉన్నవారికి ఈనెల 25న పరీక్షలు ఉంటాయన్నారు.

# అనంతలో చంద్రన్న ప్రమాణస్వీకారోత్సవ సందడి




జన సముద్రం న్యూస్,12 జూన్,అనంతపురం.
అర్బన్ నియోజకవర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకురాలు మల్లారపు లక్ష్మి నాయుడమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గారు నాల్గవసారిముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న తరుణం లో అనంతపురం నగరంలో ఆనందోత్సాహాలు కేక్ కట్ చేసి, రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.
రాబోయే రోజులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్ వైభవం అభివృద్ధి పనులు వేగవంతంగా జరగబోతున్నాయి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నది అని మల్లారపు లక్ష్మి నాయుడమ్మ పేర్కొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136